ప్రజాశక్తి

ఆదివారం 18 ఆగస్టు 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్..

- విధివిధానాలతో జీవో జారీ చేసిన ప్రభుత్వం
- ఐదేళ్లు ఒకేచోట పనిచేసే వారికి బదిలీ అవకాశం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. చాలాకాలంగా పలు శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీల కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికలు ముగిశాక ఎటూ చేస్తారనే భావనలోనే ఉన్నారు. ప్రస్తుతం కలెక్టర్, ఎస్పీలతో పాటు పోలీసుశాఖలోని కీలకమైన పోస్టులకు బదిలీలు జరిగాయి. ఇప్పుడు మండలాల్లో పనిచేసే వివిధశాఖల్లో ఉద్యోగుల బదిలీలకు రాష్ట్రప్రభుత్వం విధివిధానాలు ఖరారు చేస్తూ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయా శాఖల్లో సీనియారిటీ జాబితాలు ప్రాధాన్యతలను బట్టి తయారు చేస్తారు. వారికి ఉన్న అర్హతను బట్టి పోస్టింగులు ఇస్తారు. ఈ నెల 19 నుంచి 31 లోపు ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. జిల్లా అధికారులు తమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన సీనియారిటీ జాబితాలను సిద్ధం చేయాల్సి ఉంది. బదిలీ కోసం దరఖాస్తులు పెట్టుకోవాల్సి ఉంది. జూలై 31 నాటికి ఐదేళ్లు ఒకేచోట పనిచేసే వారికి తప్పకుండా బదిలీ అవకాశం ఉంటుంది. వీరికే మొదటి ప్రాధాన్యత దక్కుతుంది. గతంలో మాదిరిగానే విధివిధానాలు పెట్టారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సమీపంలోని ప్రాంతాల్లో పోస్టింగులకు అవకాశం ఉంది. ఆరోగ్య సమస్యలు, ▶ 2లో

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి తుషార్ డూడి

దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

3లో

న్యాయం కోసం రోడ్డెక్కిన వైద్య విద్యార్థులు

- హత్యాచార నిందితులను శిక్షించాలని డిమాండ్
- చర్చి సెంటర్‌లో మానవహారం
- రిమ్స్ విద్యార్థుల భారీ ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలు మౌమితపై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించి, కుటుంబానికి న్యాయం చేయాలని ▶ 2లో

చర్చిసెంటర్‌లో వైద్యవిద్యార్థుల మానవహారం

డాక్టర్ల సమ్మెకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కోల్‌కత్తాలో పిజి వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు నిరసనగా శనివారం దేశవ్యాప్తంగా జరిగిన డాక్టర్ల సమ్మెకు సిపిఎం జిల్లా కమిటీ మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. హత్య వెనుక డ్రగ్‌మాఫియా, సంఘ వ్యతిరేక శక్తులు ఉన్నట్లు రకరకాల కథనాలు వస్తున్నాయని, కాబట్టి ఈ ఘటనపై విచారణ పూర్తి చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలోనూ మహిళా డాక్టర్లు, నర్సులు, ఇతర మహిళా స్టాఫ్ భద్రతకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కోల్ కత్తా లాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్..

(మొదటిపేజీ తరువాయి)

పిల్లల అవసరాలు, వికలాంగులు, వైద్య సౌకర్యాల కోసం అందుబాటులో ఉండాల్సిన వారికి ప్రాధాన్యతలు ఇస్తారు. గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసే వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఇవన్నీ ఆయా శాఖల జిల్లా అధికారులు జాబితాలు తయారు చేసేటప్పుడు ఉద్యోగుల నుంచి దరఖాస్తుల్లోనే వారి సమస్యలు, అవసరాలను పొందు పరుచుకోవాల్సి ఉంది. మెడికల్ గ్రౌండ్ కింద దగ్గరలో పోస్టులు కోరుకునే ఉద్యోగులు సంబంధిత పత్రాలు ఇవ్వాల్సి ఉంది. ఇవన్నీ సహజంగానే జరిగేవే. బదిలీలకు కొన్నిశాఖలను స్పష్టంగా జీవోలో చూపారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, సివిల్‌సప్లయి, మైనింగు, అన్ని ఇంజనీరింగు విభాగాలు, ఎండోమెంట్, రవాణాశాఖ, పరిశ్రమలు, విద్యుత్‌శాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, కమర్షియల్ టాక్సు, ఈఎఫ్‌ఎస్‌అండ్‌టీ, జీవిడబ్ల్యువి, వివిఎస్‌డబ్ల్యుఎస్, ఎక్సైజ్ తదితర శాఖల్లో బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఇక బదిలీలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో రాజకీయంగానూ సిఫార్సులు ముందుకు వస్తాయి. ఇప్పటికే జిల్లా అధికారులు అందరూ ఎమ్మెల్యేల సిఫార్సులతోనే తమకు కావాల్సిన పోస్టులను ఎంపిక చేసుకుని ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నారు.

ఒంగోలులో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు

న్యాయం కోసం..
రోడ్డెక్కిన వైద్య విద్యార్థులు

(మొదటిపేజీ తరువాయి)

కోరుతూ జిజిహెచ్ వైద్య విద్యార్థులు రోడ్డెక్కారు. వైద్యురాలి హత్యను ఖండిస్తూ శనివారం ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిజిహెచ్ నుంచి కలెక్టరేట్ భారీ ర్యాలీ చేపట్టారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నివాదాలు చేసి చర్చి సెంటర్‌లో మానవ హారంగా ఏర్పడ్డారు. జూనియర్ వైద్యురాలు మౌమితపై జరిగిన దాడి, హత్య చేసిన విధానాన్ని వైద్య విద్యార్థులు రూపకం ప్రదర్శించారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ బి.శృతి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయటం దుర్మార్గమన్నారు. దేశంలో వైద్యులు అత్యవసర సమయాలలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడో ఒక చోట వైద్య విద్యార్థులు, వైద్యులు దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. దేశంలో విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. వైద్యులపై దాడులు జరగకుండా చూడటం, కఠిన చట్టాలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కోల్‌కతాలో మహిళా వైద్యురాలిని చంపిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వైద్యులపై జరిగే దాడులను సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. కేంద్రం చేసిన చట్టాలు చూసి నిందితులు భయపడేలా ఉండాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూనియర్ వైద్యురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఓ చైతన్య సాయి, డాక్టర్ విష్ణుప్రియ, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ వి.అవినాష్ కుమార్, డాక్టర్ ఎం.సాయి పవిత్ర, కోశాధికారులు డాక్టర్ రాము బి, డాక్టర్ హర్షిత, కార్యవర్గ సభ్యులు డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ సత్యసాయి, డాక్టర్ చరణ్, డాక్టర్ మాధవీ, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

చినవరిమడుగులో నీటి కష్టాలు

ప్రజాశక్తి-పీసీపల్లి: చిన్నవరిమడుగులో నీటి కష్టాలు ఉన్నాయి. గ్రామంలో అనేకమందికి, కలుషిత నీరు తాగటం వలన వచ్చే రోగాల వలన బాధపడుతున్నారు. మూత్రపిండాల్లో రాళ్ల యువకులలో కూడా ఉన్నాయి. ఇలా ఇబ్బందులు పడుతున్నా చినవరిమడుగులో నీటి కష్టాలు తీరలేదు. గత ప్రభుత్వ హయాంలో, గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో కార్యక్రమం నిర్వహించిన పంచాయతీలకు 20 లక్షల రూపాయలు అభివృద్ధి పనుల కోసం కేటాయించారు. దాన్ని నమ్మి అదే గ్రామానికి చెందిన తోడేటి నాగేశ్వరరావు రూ.15 లక్షల మేర పనులు చేసినప్పటికీ, ఇంకా తాము చేసిన పనులకు బిల్లులు రావాలని ఎదురు చూస్తున్నాడు. ఏది ఏమైనప్పటికీ నీటి కష్టాలు తీరలేదు. గ్రామం మొత్తం మీద దళితులు, బీసీలు అందరూ కలిపి 150 కుటుంబాలు ఉన్నాయి. 700 పైగా జనాభా ఉంది. గ్రామంలో ఉన్న బోర్లలో సరిగా నీరు రాదు. నీటి కష్టాల గురించి గత ప్రభుత్వ హయాంలో ప్రజలు అధికారులకు విన్నవించారు. గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో బోరు వేసి పైపులైన్ ఏర్పాటు చేశారు. డీప్ బోరు వేసి పైపులైను ఏర్పాటు చేసినప్పటికీ బోరుకు మోటార్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. విద్యుత్ కనెక్షన్ కోసం ఏర్పాటు చేసే, ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఇవ్వలేదు. మూడు కిలోమీటర్ల ద్వారా పైప్‌లైన్ వేశారు. గ్రామంలో ప్రధాన వీధుల్లో కూడా పైప్‌లైన్ వేశారు. కానీ మోటారుకు మాత్రం విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. అందువలన చేసిన పనులు మొత్తం కూడా నిరుపయోగంగా ఉన్నాయి. ఇంటింటికీ కొళాయిని ఏర్పాటు చేస్తున్నాం అని గత ప్రభుత్వంలో ఆర్భాటంగా, అట్టహాసంగా ప్రచారం చేశారు. కనీసం చేసిన పనులకు బిల్లులు కూడా ఇవ్వకపోవడంతో ఆ పథకం అర్ధాంతరంగా ఆగిపోయింది. మోటారు, విద్యుత్ కోసం మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. ఆ కాంట్రాక్టర్ అందుబాటులో లేడు. ఇప్పటికీ ప్రజలు తీవ్రంగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. నీరు సరిగా లేకపోవడం వలన ప్రతి పనికి తీవ్రంగా ఇబ్బంది పడుతూ ఉన్నారు. ఆ గ్రామంలో కలుషిత నీరు తాగటం వలన జబ్బులు వస్తున్నాయని గుర్తించి అప్పటి ప్రభుత్వం అట్టహాసంగా ఆర్వోప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ప్లాంట్ అయితే ఉంది కానీ దానికి నీరు లేక నిర్వహణ లేక అది మూలన పడింది. ఊరు అవసరాల కోసం ఓవర్ హెడ్ ట్యాంకును కూడా కట్టించారు. అది కూడా నీరు లేక నిరుపయోగంగా ఉంది.

ఐదు పాఠశాలల్లో ఏకగ్రీవం

కోరం లేక రెండు పాఠశాలల్లో వాయిదా

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక శనివారం 7 పాఠశాలలో నిర్వహించగా ఐదు పాఠశాలలో ఏకగ్రీవం ఎన్నిక జగిరింది. రెండు పాఠశాలలోకోరం లేక వాయిదా పడినట్లు ఎంఇఓలు ఎస్‌కె డాంగేషరీఫ్, బి నరసింహారావు శనివారం తెలిపారు. తువ్వపాడు పంచాయతీ చౌటుపల్లి ఏపీలో చైర్మన్‌గా సిహెచ్ రాజ్యం, వైస్‌చైర్మన్‌గా ఎస్ అనిత, పేరారెడ్డిపల్లిలో చైర్మన్‌గా ఆర్ వెంకటసుబ్బారెడ్డి, వైస్‌చైర్మన్‌గా జి కృపమ్మ, చింతకుంట్లలో చైర్మన్‌గా సిహెచ్ చిన్నక్క, వైస్‌చైర్మన్ బి సుధాకర్, చింతకుంట హెచ్‌డిలో చైర్మన్‌గా పి రాజేష్, వైస్‌చైర్మన్‌గా కాసింబి, సిద్దవరం పంచాయతీ చెరెడ్డివారిపల్లిలో చైరర్మన్‌గా జె ఓబులమ్మ, వైస్‌చైర్మన్ కె కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఐదు పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు తెలిపారు. వద్ధిమడుగు యుపి పాఠశాల, నాగంపల్లి ఏప పాఠశాలలో కోరం లేక ఎన్నిక వాయిదా వేసినట్లు ఎంఇఓలు తెలిపారు. మండలంలో మొత్తం 78 పాఠశాల గానూ మొదటి దఫాలో 71 పాఠశాలలు, రెండోసారి జరిగిన ఎన్నికలలో ఐదు పాఠశాలలు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయని ఇంకా రెండు పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నిక జరగాల్సి ఉందని వారు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

IA NO : 212/2021
OS NO : 247/2013

పారా జగదీష్ బాబు మరియు ఇతరులు..పిటిషనర్స్

వర్సెస్

రావూరి హనుమంతరావు (డైడ్) ... రెస్పాండెంట్స్

To

రావూరి సుబ్బానాయుడు,
తండ్రి(లేట్) హనుమంతరావు,
జమ్మలపాలెం గ్రామం, టంగుటూరు మండలం,
ప్రకాశం జిల్లా.

ప్రకటన

పై నెంబరు పిటిషన్ లో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికీ మీరు ఏదో రకముగా తిప్పి పంపుచున్నందున శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం తేదీ 28-08-2024 న వాయిదా అయివున్నది కావున ఆరోజు ఉదయం 10.30 నిమిషాలకి శ్రీయుత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఎదుట మీరు హాజరు కావలసిందిగా తెలియజేయడమైనది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చుండూరి వెంకట్రావు
మోరుబోయిన కోటయ్య
పసుపులేటి గోపాలరావు
పేర్ల మల్లిఖర్జునరావు
పిటిషనర్స తరపు న్యాయవాదులు
ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి.నెం.73/2023
ఓ.యస్.నెం.153/2017

మధ్యలో :
ఆళ్ళ నాగేశ్వరరావు ...డి.హెచ్.ఆర్
మరియు
ఆళ్ళ లక్ష్మీనారాయణ (Died),వగైరాలు...జె.డి.ఆర్స్
టు :

2nd J.D.R :-
ఆళ్ళ రత్నకుమారి వురఫ్ రత్తమ్మ,
భర్త (లేటు) లక్ష్మీనారాయణ,
నివాసం - డోరు నెం.32-54-138,
సాయి అరుణాచలం అపార్టుమెంట్,
రోడ్డు నెం.3, యన్.జి.ఓ.కాలనీ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

5th J.D.R :-
ఆళ్ళ అమర క్రిష్ణ తండ్రి (లేటు) లక్ష్మీనారాయణ,
నివాసం - డోరు నెం.32-54-138,
సాయి అరుణాచలం అపార్టుమెంట్,
రోడ్డు నెం.3, యన్.జి.ఓ.కాలనీ, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.

పై నంబరు ఇ.పి.లో జె.డి.ఆర్స్ 2 మరియు 5 అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా U/Order 21, Rule 54 నోటీసులు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు U/Order 21, Rule 54 నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 29.08.2024న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : **29-08-2024.** ఇట్లు
గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,
యం.ప్రమోద్,
జె.అనిల్ కుమార్
డి.హెచ్.ఆర్ తరపున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఉమామహేశ్వరి W/o హరినాద్ బాబు, చిలకలూరిపేట గ్రామం పల్నాడు జిల్లా వారి సమాచారం ప్రకారం ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ది:10-08-2024 పేర్నమిట్ట గ్రామంలో నా క్లయింట్ స్థలం నుండి ఒంగోలు APSRTC బస్టాండ్ కు ఆటోలో ప్రయాణించి బస్టాండ్ లో దిగి నాక్లయింట్ సంచిని చూసుకోనగా నా క్లయింట్ స్థలం యొక్క లింకు దస్తావేజులు పోయినవి దస్తావేజు నెంబర్ 803/1982 మరియు 630/1983 ఏస్.ఆర్.ఓ. సంతనూతలపాడులో రిజిస్ట్రర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి కనుక ఎవరికైనా సదరు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన యెడల ఈ క్రింది చిరునామా కుగాని ఫోన్ నెంబర్‌కి గాని తెలియ పరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
ఘడియం రవినాథరెడ్డి
అడ్వకేట్
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
సెల్ : **9989086828**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్:121/2019

పెనువర్తి వెంకట సుబ్బమ్మ వగైరా ... వాదులు

వర్సెస్

పెనువర్తి బ్రహ్మయ్య చారి వగైరా ... ప్రతివాదులు

టు,
కోట వెంకట సత్య సాయి రామ్ ప్రసాద్, తండ్రి రామ మూర్తి, విశ్వనాధపురం, పొదిలి టౌన్,
పొదిలి మండలం, ప్రకాశంజిల్లా.

దావాసమను

పై నెంబర్ దావా తేదీ : 19 -08-2024 దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తేది: 19-08-2024 దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

తేది: **17-08-2024**
వాయిదా తేదీ : **19-08-2024** ఇట్లు
ఎస్.ఎం బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : **9949435269.**

यूनियन बैंक ऑफ इंडिया / భారత సరకార का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / భారత ప్రభుత్వ రంగ సంస్థ

కొరిటిపాడు బ్రాంచి : హరిహర మహల్ ఎదురుగా, కొరిటిపాడు, గుంటూరు - 522007

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత (లు) : శ్రీ వెన్నపూస బాపిరెడ్డి (ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి : కోటిరెడ్డి, డి.నెం. 1-572, గ్రామం - కొత్తపాలెం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523247. **సహా ఋణగ్రహీత : శ్రీమతి వెన్నపూస వాసవి,** భర్త : బాపిరెడ్డి, డి.నెం. 1-572, గ్రామం - కొత్తపాలెం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523247.

ఫెసిలిటీ రకం	ఎన్.పి.ఎ. తేది : 29-06-2024 నాటికి బకాయి మొత్తం	1-4-2024- 30-6-2024 వరకు వర్తించని వడ్డీ	పీనల్ వడ్డీ (సింపుల్)	ది. 30-06-2024 నాటికి బకాయి మొత్తం
HLGEN (160830100010864)	Rs. 55,23,611.94/-	Rs. 1,292.00	Rs. 428.00	Rs. 55,25,331.94/-

ప్రాధమిక హామీ : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, మంగళగిరి మండలం, కాజా గ్రామ పంచాయితీ లిమిట్స్, కాజా గ్రామం, విజిటియం ఉడా అనుమతి పొందిన ఆర్.ఎల్.పి. నెం. 73/2013/గుంటూరు, డి.నెం. 139/1ఎ వద్ద ప్లాట్ నెంబర్లు 16 & 17కి చెందిన మొత్తం 1354 చ॥గ॥లు లేదా 1132.12 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 15 - 100.9 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 18 - 102.6 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 22 & 23 - 120.0 అ॥, **దక్షిణం :** 30 అ॥ వెడల్పు రోడ్డు - 120.00 అ॥.

షెడ్యూల్-బి : పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి అయిన 1354 చ॥గ॥ల ఆస్తి నందు అవిభక్త, పేర్కొనబడని వాటా ఆస్తి 72.33 చ॥గ॥లు (లేదా) 60.47 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తితో పాటు 'శ్రీ సాయి సన్నిధి' అపార్ట్‌మెంట్ నందు మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం. 201కి చెందిన 3 బెడ్ రూమ్ రెసిడెన్షియల్ ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, మెట్లు మరియు శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము మరియు లిఫ్ట్, **దక్షిణం :** శూన్యాకాశము. **పైన తెలిపిన నాలుగు సరిహద్దుల మధ్య 1565 చ॥అ॥లు (ప్లింత్ ఏరియా అనగా 1252 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 313 చ॥అ॥ల కామన్ ఏరియా స్టిల్ట్ ఏరియా నందు పార్కింగ్ ఏరియాతో సహా) దానికి చెందిన హక్కులు కామన్ హక్కులు మరియు కామన్ దారితో సహా. సేల్ డీడ్ నెం. 4047/2016**

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు అనగా చిరునామాలోని నెం. 1కి చెందిన వారు హెచ్.ఎల్.జి.ఇ.ఎన్. లోన్ క్రింద **మా కొరిటిపాడు బ్రాంచి, గుంటూరు** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 29-06-2024 న నిరర్ధక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 03-07-2024 **సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

సంక్షేమమా..! అదెక్కడ?

సౌకర్యాలు లేక కునారిల్లుతున్న ఎస్సీ-1 బాలుర వసతి గృహం

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కూడు పెట్టేది చదువే అని భావించి తల్లిదండ్రులు కడుపు కట్టుకుని కన్న బిడ్డలను చదివించుకుంటారు. అవసరమైతే అప్పులు చేసి మరీ పిల్లలను ఉన్నత విద్యకు పంపుతారు. ఆర్థిక స్థోమత లేని బడుగులు తమ పిల్లలను ఇంటికి, ఊరికి దూరంగా ఉండే వసతి గృహాల్లో చేర్చారు. అక్కడ సర్కారు వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తుందని, అన్ని వసతులు కల్పిస్తుందని కలలు కన్నారు. బిడ్డలు చదువుకుంటే తమ కష్టాలు అవే తీరిపోతాయని ఆశ పడ్డారు. కానీ అందుకు భిన్నంగా యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ-1 బాలువ వసతి గృహం సౌకర్యాల నడుమ కునారిల్లుతోంది.

200 మంది నుండి 50 మందికి..

గతంలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు ఆ వసతి గృహంలో సుమారు 200 పైచిలుకు ఉండేవారు. అయితే సౌకర్యాలు లేకపోవడం, భవనం ఎప్పుడు కూలుతుందోనన్న భయంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ వసతి గృహంలో చేర్పించడానికి జంకుతున్నారు. ప్రస్తుతం 50 మంది విద్యార్థులు వసతి గృహంలో ఉంటూ వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. రాత్రి వేళల్లో వసతి గృహంలోని విష సర్పాలు వస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు.

వసతి గృహంలో సమస్యలివి..

యర్రగొండపాలెం పట్టణంలోని ఎస్సీ-1 బాలుర వసతి గృహాన్ని 30 ఏళ్ల క్రితం నిర్మించారు. ఇప్పటి వరకు ఆ భవనానికి కనీసం మరమ్మతులు కూడా చేయలేదు. తలుపులు పడిపోయాయి. కిటికీలు విరిగిపోయాయి. శ్లాబ్ కారుతోంది. గతంలో వచ్చిన గాలివానకు చుట్టూ ఉన్న ప్రహారీ గోడ సగం వరకు కూలిపోయింది. దీంతో రేకులను అడ్డంగా పెట్టారు. మిగిలిపోయిన గోడ కూడా కూలిపోయే దశలో ఉంది. వంట గది సంగతి చెప్పనక్కర్లేదు. 80 శాతం శిథిలావస్థకు చేరింది. ఇప్పటికీ అందులోనే వంట వండి విద్యార్థులకు అందిస్తున్నారు. నీళ్ల ట్యాంకు మరమ్మతులకు గురైంది. స్నానపు గదులు, మరుగుదొడ్లు మరమ్మతులకు గురయ్యాయి. స్నానం చేసే నీళ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి. ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు ఎండకు, వానకు తడిసి చీకు పట్టాయి. దీంతో విద్యుత్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది.

నూతన భవనం నిర్మించాలి

ఎస్సీ-1 బాలుర వసతి గృహం మరమ్మతులకు గురై విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా మారిందని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు షేక్ హిదయతుల్లా తెలిపారు. ఆ భవనం స్థానంలో నూతన భవనాన్ని నిర్మించి సౌకార్యలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరాడు.

యర్రగొండపాలెంలోని వసతిగృహం

కూలడానికి సిద్ధంగా ఉన్న గోడ

వసతి గృహంలో అధ్వానంగా ఉన్న బాత్‌రూములు

బెల్లం వ్యాపారి ఇంట్లో చోరీ

13 సవర్లు బంగారం, రూ.19 వేలు నగదు అపహరణ

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని పేరాలలో బెల్లం వ్యాపారి ఇంట్లో శనివారం చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. పేరాలలో బెల్లం వ్యాపారం నిర్వహిస్తున్న పొత్తూరి నాగేశ్వరరావు చిలకలూరిపేటలోని తన కుమార్తె ఇంటికి శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా వెళ్లారు. పని అమ్మాయి శనివారం సాయంత్రం ఇంటి ఆవరణాన్ని శుభ్రం చేసి, మొక్కలకు నీళ్ల పోసేందుకు రాగా ఇంటి తలుపులు తీసి ఉన్నట్లు గమనించింది. వెంటనే ఆమె సమీపంలోని వారికి సమాచారం తెలపడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాధితుడు నాగేశ్వరరావు హుటాహుటిన చిలకలూరిపేట నుండి చీరాల వచ్చి ఇంటిలో ఉన్న బంగారం, నగదును పరిశీలించగా 13 సవర్ల బంగారం, రూ.19 వేల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. జరిగిన విషయంపై రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై నాగ శ్రీను సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆదివారం క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలు చీరాలకు రానున్నట్లు సమాచారం.

వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కోల్‌కత్తాలోని ఓ హాస్పిటల్‌లో వైద్య విద్యార్థినిని అత్యంత దారుణంగా అత్యాచారం చేసి, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవి, ఐ.కృష్ణమోహన్‌లు శనివారం ఓ ప్రకటనలో కోరారు. చనిపోయిన వైద్యురాలికి న్యాయం చేయాలని వైద్యులు చేపట్టిన నిరసన, ఆందోళన కార్యక్రమానికి తమ యూనియన్ తరపున సంపూర్ణ మద్దతిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు స్పందించి డాక్టర్లు, వైద్య విద్యార్థులు, ఆస్పత్రుల సంరక్షణకు సరైన చట్టాలు తీసుకువచ్చి అమలు చేయాలని కోరారు.

సిఐ సోమశేఖర్‌ను సన్మానించిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కొండపి

కొండపి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి.సోమశేఖర్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం నాయకులు గురిజాల రాజేష్, కోట వెంకటేశ్వర్లు సిఐని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో, పూలమాలతో సత్కరించారు.

దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

6.7 కేజీల వెండి వస్తువులు, 10 మోటార్ సైకిళ్ళు, ఒక ఎల్ఇడి టీవీ స్వాధీనం

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన దొంగతనాలకు సంబంధించిన కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుంచి రూ 16,99,700 విలువ గల 6.7 కేజీల వెండి వస్తువులు, 10 మోటార్ సైకిళ్ళు, ఒక ఎల్ఇడి టీవీ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. వెదుళ్ళపల్లి పోలీస్‌స్టేషన్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఎస్పి వివరాలు వెల్లడించారు.

గుంటూరు జిల్లా తెనాలి ఇస్లాంపేటకు చెందిన నిందితుడు కారంపూడి విజయ్ కుమార్ మందు, పేకాటలకు బానిస అయి, ఇంటి అవసరాలకు, వ్యసనాలకు డబ్బులు సరిపోక దొంగతనాలు చేసి సులబంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో తాడిపత్రి సాయి, అతని స్నేహితుడు బండికట్ల పవన్ కళ్యాణ్ అనువారితో పరిచయం పెంచుకుని, వారు ముగ్గురూ కలసి గ్రామాలకు దూరంగా వుండే దేవాలయాలలో దొంగతనాలు చేస్తున్నారు. రాత్రి సమయాలలో ఐరన్ రాడ్, హాక్సా బ్లేడ్, కటింగ్ మిషన్, సుత్తి, శానంలను ఉపయోగించి గుడి తలుపులు తప్పించడం, కోయడం ద్వారా దొంగతనాలు చేశారు. దొంగతనాలు చేసేందుకు బైక్‌లు కూడా దొంగిలించారు. ఈ విధంగా ఈ ముగ్గురూ కలిసి యడ్లపల్లిలోని ఆంజనేయ స్వామి, వినాయక గుడి, భట్టిప్రోలు సమీపంలో శ్రీ గుండి పార్వతి అమ్మ వారి గుడి, పేటేరులోని ఆంజనేయ స్వామి గుడి, వేమూరు మండలం చావలిలోని నాగ దేవత గుడి హుండీ, అంగలకుదురులో ఆంజనేయ స్వామి గుడి, రామాలయం, గుంటూరు జిల్లా కొల్లిపర మండలం బొమ్మోడివారి పాలెంలో ఆంజనేయ స్వామి గుడిలో దొంగతనాలకు పాల్పడ్డారు. బాపట్ల సిసిఎస్ పోలీస్ స్టేషన్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్లు పి.ప్రేమయ్య, చుండూరు సిఐ శ్రీనివాసరావు నేతృత్వంలో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశారు. ఐటి కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్ సహకారంతో సాంకేతికతను ఉపయోగించి నిఘా వ్యవస్థ సమాచారం ద్వారా శనివారం చుండూరు మండలం ఆలపాడు గ్రామ వంతెన వద్ద ముగ్గురు ముద్దాయిలను మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పి అభినందించారు.

ధ్రువీకరణపత్రాలు అందక విద్యార్థుల ఇక్కట్లు

పెండింగ్‌లో భారీగా దరఖాస్తులు

రెగ్యులర్ తహశీల్దార్ లేక అవస్థలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలో విద్యార్థులు ధృవపత్రాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతనెల 25వ తేదీన ఎన్నికల్లో విధుల్లో భాగంగా నెల్లూరు జిల్లా నుంచి పెద్దదోర్నాలకు వచ్చిన తహశీల్దార హమీద్ బదిలీపై తిరిగి సొంత జిల్లా నెల్లూరుకు వెళ్లారు. దీంతో పెద్దారవీడు మండల తహశీల్దార్‌గా పని చేస్తున్న కె.దాసుకు పెద్దదోర్నాల ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించారు. అయితే వారం తిరగక ముందే పెద్దదోర్నాల తహశీల్దార్‌గా బాలాజీ విశ్వనాద్‌కు పోస్టింగ్ ఇచ్చారు. కాగా ఆయన విధుల్లో చేరడానికి రాకపోవడంతో తిరిగి పెద్దారవీడు మండల తహశీల్దార్‌గా పని చేస్తున్న శైలైంద్ర కుమార్‌కు ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించారు. కాగా గత నెల 25వ తేదీ నుంచి ఇప్పటి వరకు నిలకడగా ఒక్క తహశీల్దార్ కూడా విధులు నిర్వహించలేదు. దీనికి తోడు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించారే కానీ ఎఫ్ఏసి బాధ్యతలు అప్పగించలేదు. దీంతో డిజిటల్ సంతకం వారికి అందుబాటులో లేకుండా పోయింది. ఫలితంగా విద్యార్థులకు కావాల్సిన కుల, ఆదాయ, ఇతర ధ్రువీకరణ పత్రాలు పొందడం కష్టంగా మారింది. ఇప్పటి వరకు సుమారు 500 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించడమా లేక ఇంచార్జి తహశీల్దార్‌కే ఎఫ్ఏసి బాధ్యతలు అప్పజెప్పి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పెద్దదోర్నాల తహశీల్దార్ కార్యాలయం

అటవీశాఖాధికారికి జైలు శిక్ష

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు అటవీ శాఖాధికారికి గిద్దలూరు కోర్టు జైలు శిక్ష విధించింది. రాచర్ల మండలం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తున్న షేక్ జమాల్ వలి గిద్దలూరు మండలం దిగుమెట్ట గ్రామానికి చెందిన చల్లా హరికృష్ణకు గత కొంతకాలంగా అక్రమ నాటు సారా సరఫరా చేస్తున్నారు. వీరి అక్రమ నాటు సారా సరఫరా విక్రయంపై దృష్టి సారించిన గిద్దలూరు పోలీసులు ఈనెల 16వ తేదీన నల్లబండ బజారు నుండి పాములపల్లి వెళ్లే రోడ్డులో వీరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అనంతరం కోర్టులో హాజరు పరిచారు. కోర్టు నిందితులకు 14 రోజులు రిమాండ్ విధిస్తూ గిద్దలూరు సబ్ జైలుకు తరలించారు.

ఆహారం రుచి చూస్తున్న జడ్జి బాలాజి

బీసీ బాలుర వసతి గృహం తనిఖీ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని కాలేజి రోడ్డులో గల ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని మార్కాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.బాలాజీ శనివారం అకస్మికంగా తనిఖీ చేపట్టారు. అక్కడ పరిస్థితులను గమనించారు. ఆహారాన్ని రుచి చూశారు. పరిశుభ్రత లేదని, ఆహారం రుచిగా లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల పరిస్థితి దారుణంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో వసతి గృహ సంక్షేమాధికారి లేకపోవడాన్ని తప్పుబట్టారు. ఈ సందర్భంగా జడ్జి బాలాజీ నిర్వాహకులను హెచ్చరించారు. అదే సమయంలో వసతి గృహ వెలుపల కాళ్లజెర్రీ ఉండటాన్ని గమనించారు. దీనిపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ తనిఖీ చేపడతానని, ఇకపై కూడా ఇలాగే ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట న్యాయ సహాయ న్యాయవాది ఎం.అన్వర్‌బేగ్, ప్యానల్ లాయర్ కడియం రామయ్య, న్యాయవాది మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

బాధితులకు చెక్కులు అందజేత

ప్రజాశక్తి - గిద్దలూరు

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పలువురి కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. బేస్తవారిపేట గ్రామానికి చెందిన కాలువ మణికంఠ గత ఏడాది ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. అర్ధవీడు గ్రామానికి చెందిన యండాల రంగస్వామి కుటుంబానికి రూ.65 వేలు, కాకర్ల గ్రామానికి చెందిన మహబూబ్ పీరాకు రూ.1.30 లక్షలు, చింతమల్లెలపాడు గ్రామానికి చెందిన బోగెం లింగయ్యకు రూ.40 వేలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏ కష్టం వచ్చిన అండగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పంట కాల్వలు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ

పంట కాల్వలు పరిశీలించిన నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

పిట్టలవానిపాలెం మండలం కోమలి శివారు మాచవరం నుండి అర్మండ కాలువను ఇరిగేషన్ అధికారులతో కలిసి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు శనివారం పరిశీలించారు. కాలువ కట్టలు పటిష్టం చేయాలని, పూడిక తొలగించాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్న తోకల కృష్ణమోహన్

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

ఆర్థికంగా వెనుకబడిన ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ల్యాప్ టాప్లను రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ శనివారం అందజేశారు. రూ.1.14 లక్షల విలువైన రెండు హెచ్‌పి కంపెనీ ల్యాప్ టాప్లను కొల్లా సాకేత్ పుట్టినరోజు సందర్భంగా తండ్రి శ్రీనివాసరావు, తాత సుబ్బారావు చేతుల మీదుగా ఒంగోలు క్విస్ కాలేజి విద్యార్థి రావినూతల భువనచంద్ర, వడ్లమూడి విజ్ఞాన్ లారా కాలేజి విద్యార్థి పిల్లుట్ల సాయిసంజనకు అందించారు. రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, పంబి సదానంద రెడ్డి, మున్నంగి వెంకటసుబ్బయ్య, నాగబైరు శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, ధూళిపల్లి సత్యనారాయణ, కారుమూడి సుబ్బారెడ్డి, కాసా అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ బి సుధాకర్

ప్రణాళికతో బోధించాలి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని ధర్మవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో శనివారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఎంఇఒ బి సుధాకర్ మాట్లాడారు. ఉపాధ్యాయుడు పాఠ్య ప్రణాళికను దగ్గర ఉంచుకొని తరగతి గదిలో బోధన చేయాలన్నారు. ఎన్రోల్మెంట్ ప్రకారం విద్యార్థులందరు పాఠశాల్లో ఉండునట్లు చూడవలసిన బాధ్యత ఉపాధ్యా యులదే అన్నారు. అకడమిక్ గ్రేడింగ్ రిజిస్టర్ ప్రతి పాఠశాల్లో ఉండాలని అన్నారు. విద్యార్థుల స్థాయి ఆధారంగా గ్రూపులుగా చేసి తెలుగు, గణితం బోదించాలని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శ్రీనివాసులు, సిఆర్‌పి శంకర్ పాల్గొన్నారు.

23న ఉపాధి హామీ గ్రామ సభలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈనెల 23న మండలంలోని అన్ని గ్రామాల్లో 2024 – 25 ఏడాదికి ఉపాధి హామీ పథకం క్రింద అవసరమైన పనులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ గుమ్మా చంద్రశేఖర్ తెలిపారు. ఎన్‌ఆర్ఈజీఎస్, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు జరిగే గ్రామ సభలో సిసి రహదారులు, డ్రైన్లు, హార్టికల్చర్, బిటి రోడ్లు, పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ షెడ్ల నిర్మాణం, సామాజిక సోక్ ఫిట్స్, పనులను గ్రామ సభల్లో గుర్తించి ఆమోదించి తీర్మానం చేయాలని కోరారు.

నిందితులను శిక్షించాలని ర్యాలీ

అద్దంకిలో ర్యాలి నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

రేపల్లె ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న వైద్యులు

చీరాలలో ర్యాలీ చేస్తున్న ఐఎంఎ వైద్యులు

ప్రజాశక్తి - అద్దంకి

కోల్‌కతాలో విధులు నిర్వహిస్తున్న మహిళా రెసిడెన్ట్ డ్యూటీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా ఐఎంఎ పిలుపు మేరకు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ డి శరత్ కుమార్ ఆధ్వర్యంలో మోదేపల్లి, మేదర మెట్ల, కోరిశపాడు, ప్రాసంగలపాడు వైద్యాధికారులు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది, సిహెచ్‌సి, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది 24 గంటల బంద్ చేశారు. ఆరోగ్య కేంద్రం నుండి శనివారం ర్యాలీ నిర్వహించారు. భవాని సెంటర్ నుండి అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలు చేశారు. స్థానిక బస్టాండ్ వద్ద మానవ హారం నిర్వహించారు. కలకత్తా మహానగరంలోని ఆర్‌జి కార్ ఆసుపత్రి విధుల్లో ఉన్న మహిళా డాక్టర్‌ను అత్యంత పాశవికంగా అత్యాచారం, హత్య చేయడం హేయమైన చర్యని అన్నారు. కార్యక్రమంలో పి వెంకట్ కిరణ్, కె వాహిలా చౌదరి, అనిత జ్యోతి, కె శ్యాంబాబు, ప్రదీప్తి, జి మెర్సీ, జయసింహ, మనోజ్, చిట్టిబాబు, హర్ష, అనీష్, బాలరాజు, అక్షిత, మాధురి, ప్రతిష్ కుమార్‌తో పాటుగా తాలూకా యూనిట్ అధ్యక్షులు జి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : కోల్ కతాలో జూనియర్ డాక్టర్‌పై సామూహిక హత్యాచారానికి పాల్పడ్డ నింధితులను అరెస్టు చేసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ వైద్యశాల్లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైద్య సేవలను నిలిపివేశారు. హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య సిబ్బంది హాస్పిటల్ నుండి స్టేట్ బ్యాంక్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

కర్లపాలెం : కలకత్తాలోని అర్జీ కర్ వైద్య కళాశాల్లో పనిచేస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలని స్థానిక పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఎం గోపినాథ్ డిమాండ్ చేశారు. ట్రైనీ పీజీ విద్యార్థి హత్యాచారంను కండిస్తూ పిహెచ్‌సి నుంచి ఐలాండ్ సెంటర్ వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. మనవహారంగా ఏర్పడి కొద్దిసేపు నిరసన చేపట్టారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుహాన బేగం, సిహెచ్‌ఓ ఎస్ మేరిమ్మ, యు ప్రభావతి, సుపర్వైజర్స్ ఇస్సాకు, కిషోర్, జాషువా, శేషు, ఎఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె : వైద్య విదార్థినిపై అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎంఎ పట్టణ అధ్యక్షుడు ఎన్‌బి రాజేంద్రప్రసాద్ అన్నారు. హత్య చేసిన నింధితులను శిక్షించాలని ఐఎంఎ ఆధ్వర్యంలో పట్టణంలో 24గంటల వైద్యశాల బంద్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కలకత్తాలోని ఆర్జీకర్ ప్రభుత్వ వైద్యశాల్లో పిజి 2వ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థినిపై ఆగస్టు 9న అనేక మంది సామూహిక అత్యాచారం చేసి హత్య చేసిన హంతకులు అందరినీ తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య రంగంలో పనిచేస్తున్న వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. హత్య జరిగి పది రోజులు అవుతున్నా ఇంతవరకు నిందితుల్ని గుర్తించి అరెస్టు చేయలేకపోవడం 78ఏళ్ల స్వతంత్ర భారతదేశానికే తీరని అవమానమని అన్నారు. దేశంలో ఉన్నత చదువులు చదువుకున్న విద్యావంతులపైనే కాక మధ్యతరగతి, శ్రామిక మహిళలు కూడా దాడులు, హత్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమాజానికి శస్త్ర చికిత్స చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం ఆర్డీఒ హెలా షారోన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐఎంఎ కార్యదర్శి వసంతం వీరరాఘవయ్య, డాక్టర్ ఎవి సుబ్బారావు, రైతు సంఘం నాయకులు మండవ శోభారాణి పాల్గొన్నారు.

బాపట్ల : కోల్‌కతాలో వైద్యురాలిని అత్యాచారం, హత్య చేసిన ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఐఎంఎ పిలుపు ఇచ్చిన సమ్మెలో భాగంగా పట్టణంలోని అన్ని ఆసుపత్రుల్లో శనివారం ఓపి సేవలు నిలిపివేశారు. పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

చీరాల : వైద్యులపై దాడులు పెరిగిపోతున్నాయని, కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన సమాజానికే సిగ్గుచేటని ఐఎంఎ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ భవాని ప్రసాద్ అన్నారు. ఐఎంఎ పిలుపుతో స్థానిక ఐఎంఎ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో 24గంటల పాటు అత్యవసర వైద్య సేవలు మినహా ఓపీ నిలిపివేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. స్థానిక ఏరియా వైద్యశాల నుండి ఐఎంఎ వైద్యులు ప్రధాన కూడలిలో తిరిగి గడియార స్తంభం సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. జూనియర్ వైద్యురాలిపై జరిగిన పైచాచిక ఘటన సమాజానికే సిగ్గుచేటని ఐఎంఎ వైద్యులు పేర్కొన్నారు. ఘటనలో దోషులను ఉరి తీయాల్సిన అవసరం ఉందని అన్నారు. వైద్యులకు రక్షణగా ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో వైద్యులకు రక్షణ కల్పిస్తూ ఏర్పాటు చేసిన జీఓను మరింతగా ప్రతిష్ట చేస్తూ అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వైద్యులకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టి నూతన చట్టాలును తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ హాస్పటల్స్‌ను సేఫ్ జోన్‌గా ప్రకటించి వాటిని అమలు చేయాలని కోరారు. ఐఎంఎకు మద్దతుగా ల్యాబ్ అసోసియేషన్ ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సుభాషిణి, ఐఎంఎ సీనియర్ వైద్యులు డాక్టర్ ఉమామోహన్, డాక్టర్ అమృతపాణి, డాక్టర్ పృద్వి, డాక్టర్ యార్లగడ్డ అనిల్ చౌదరి, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ రాజేష్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అవంతి, ల్యాబ్ అండ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నాయకులు గూడూరు శివరామప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.

మార్టూరులో నిరసన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

కర్లపాలెం సెంటర్లో ర్యాలీ చేస్తున్న వైద్యులు

బాపట్ల పట్టణంలో ర్యాలి నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అద్దేపల్లిలోని యుపి పాఠశాల్లో విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, సిఐటియు నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఎంఈఓ నీలం దేవరాజు చేతుల మీదుగా బహుమతులు శనివారం అందజేశారు. స్వాతంత్రోద్యమం పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని ఎంఇఒ చెప్పారు. బ్రిటిష్ పాలకుల నుండి దేశానికి స్వాతంత్రం సాధించడానికి ఎంతోమంది యువకులు, విద్యార్థులు పోరాడారని అన్నారు. అనేక మంది ప్రాణాలను కూడా త్యాగం చేశారని అన్నారు. అటువంటి త్యాగధనులను మనం జ్ఞాపకం చేసుకోవాలని అన్నారు. త్యాగధనుల జీవిత చరిత్రను చదవాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 77ఏళ్లు గడిచిన దేశంలో ఇంకా అసమానతలు ఉన్నాయని అన్నారు. దానిని రూపుమాపాలంటే బాగా చదువుకుని జ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. జ్ఞానం చదువు ద్వారా మాత్రమే అందుతుందని అన్నారు. పిల్లలందరూ టీచర్లు చెప్పిన విషయాలను నేర్చుకోవడం, ఇతర పెద్దలు చెప్పిన అంశాలను వినడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపును పొందుతారని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్, హెచ్‌ఎం ప్రశాంతి, తల్లి, దండ్రుల కమిటీ చైర్మన్ మాధురి, వైస్ చైర్మన్ అమ్రేష్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ నీలం దేవరాజ్

మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - కారంచేడు

బాల్య వివాహాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హిమబిందు అన్నారు. ఆదిపూడి ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై శనివారం అవగాహన కల్పించారు. విద్యార్థులకు అవగాహన లోపం వలన అనేక సమస్యలు తలెత్తె అవకాశం ఉందన్నారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, అనేక సమాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

- రూ.40 లక్షల చోరీ సొత్తు స్వాధీనం - ఎస్‌పి ఏఆర్ దామోదర్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇళ్ళలో చొరబడి బంగారు నగలు, నగదు చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగను పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి సుమారు రూ.40 లక్షల విలువైన బంగారు నగలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఒంగోలు నగరం కమ్మపాలెం కాకతీయ నగర్‌కు చెందిన గుమ్మడి నాగార్జునరావు స్థానిక బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో తన బంధువుల వివాహ ఫంక్షన్‌కు ఈ నెల 9వ తేదీ రాత్రి 8.30 గంటల కుటుంబ సభ్యులతో హాజరై 10వ తేదీ ఉదయం 2.15 గంటలకు ఇంటికి వచ్చారన్నారు. ఆ ఇంటి తలుపులు పగలగొట్టి, ఆ ఇంటిలోని బీరువా కప్ బోర్డ్ లలో ఉన్న సుమారు 50 సవర్ల వివిధ రకాల బంగారు ఆభరణాలు రూ.1,80,000లు, హీరో గ్లామర్ మోటార్ సైకిల్‌ను దొంగిలించుకొని పోయాడన్నారు. దొంగిలించిన మొత్తం సొమ్ము విలువ సుమారు 40 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. ఈ కేసును విచారించేందుకు ఎఎస్‌పి(క్రైం) యస్.వి. శ్రీధర్ రావు సూచనల మేరకు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశామన్నారు. . స్పెషల్ టీమ్ అయిన ఒంగోలు టుటౌన్ సిఐ జగదీష్, సిబ్బంది హెచ్‌సి ఖాజావాలి, పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాసులతో కూడిన ప్రత్యేక బందాలు వాహనాలు తనిఖీ, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఈనెల 16న మధ్యాహ్నం 3.30 గంటలకు ఒంగోలులోని సంతపేట ఎంఎస్ఆర్ విగ్రహం వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర లాడ్జిలో అంతరాష్ట్ర దొంగ (ముద్దాయి) పలివెల ప్రభు కుమార్ అలియాస్ ప్రభును అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ విచారణలో నిందితులు ప్రభుకుమార్ విజయవాడ, ఒంగోలు టుటౌన్, చీరాలలో జరిగిన మరో నాలుగు కేసులలో నేరాలు ఒప్పుకున్నాడన్నారు. తెలుగు రాష్ట్రాలలో నిందితునిపై 23 కేసులు ఉన్నాయన్నారు. కేసును ఛేదించడంలో కషి చేసిన పోలీసులు, సిబ్బందిని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ అభినందించి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డ్‌లు అందజేశారు. దొంగతనం కేసులో తక్కువ సమయంలో నిందితుని అరెస్ట్ చేసి బంగారం, నగదును రికవరీ చేసి తమలో తిరిగి ఆనందాన్ని నింపటంతో బాధితుడు గుమ్మడి నాగార్జునరావు, కుటుంబ సభ్యులు జిల్లా ఎస్‌పి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వాధీనం చేసుకున్న సొత్తును మీడియాకు చూపిస్తున్న ఎస్‌పి దామోదర్

మాట్లాడుతున్న ఐఎంఎ నాయకులు

జిల్లాలో వైద్యశాలల బంద్ విజయవంతం

ప్రైవేట్ హాస్పిటల్స్‌లో వైద్య సేవలు నిలిపివేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం జిల్లాలో వైద్యశాలలు బంద్ విజయవంతమైంది. కోల్‌కతా వైద్యశాలలో వృత్తిలో ఉన్న పీజీ రెండవ సంవత్సరం విద్యార్థినిపై సామూహిక అత్యాచారం, హత్యను ఖండిస్తూ 24 గంటల బంద్ పాటించాలని ఐఎంఎ జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. దీంతో జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్స్‌లో వైద్యులు రోగులకు వైద్య సేవలను నిలిపివేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఐఎంఎ హాలులో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఐఎంఎ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ జాలాది మణిబాబు మాట్లాడుతూ జూనియర్ వైద్యురాలు హత్యాచార కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా కేంద్ర స్థాయిలో పటిష్టమైన చట్టాలు చేయాలని కోరారు. లేకపోతే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసనలు తీవ్రతరం చెస్తామని హెచ్చరించారు. 24 గంటల బంద్‌లో పాల్గొన్న వైద్యులు, వైద్యశాలల అధినేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో ఐఎంఎ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ రావిపాటి జయశేర్, డాక్టర్ మాల్యాద్రి నాయుడు, డాక్టర్ దుర్గప్రసాద్, డాక్టర్ జాకబ్ జకర్యా, డాక్టర్ శారా డాక్టర్ మధుకిరణ్ రెడ్డి, డాక్టర్ హిమబిందు, డాక్టర్ రాధిక, డాక్టర్ సరోజిని, డాక్టర్ ఆశ, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ సాయిప్రసాద్, డాక్టర్ అర్పణ, డాక్టర్ డేవిడ్ విలియం, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ రామారావు, డాక్టర్ నితిన్, డాక్టర్ వరుణ్ మిత్ర, డాక్టర్ శ్రీమన్నారాయణ, డాక్టర్ మానస, డాక్టర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఎరిక్షన్‌బాబుపై ఆరోపణలు అవాస్తవం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ఎరిక్షన్‌బాబుపై ఆరోపణలు అవాస్తవమని పుల్లలచెరువు టీడీపీ ఎంపిటిసి సభ్యులు మేడికొండ రాధాకృష్ణ తెలిపారు. శనివారం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నిస్వార్ధంగా, నిజాయితీగా పార్టీ అభివద్ధి కోసం క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పనిచేస్తున్న ఎరిక్షన్‌బాబుపై పోలీస్ శాఖ అధికారుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పడం సరికాదన్నారు. ఎరిక్షన్ బాబు పార్టీ కార్యకర్త స్థాయి నుండి టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరించి అధినేత వద్ద మంచి పేరు సంపాదించుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో పుల్లలచెరువు సర్పంచ్ బడిపాటి ఓబులేష్, ఎంపీటీసీ మేడికొండ రాధ, గజ్వేల్లి భాస్కరరావు, కొలుకులూరి కుమారస్వామి, బడిపాటి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రైమరీ లెవల్ మరియు సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంఈవో బి మస్తాన్ నాయక్ మాట్లాడుతూ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వం నిర్దేశించిన సెషన్స్ వారీగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులను అభివద్ధి పథంలోకి తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల అభ్యున్నతికి 'శ్రీకారం'

- సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను దత్తత తీసుకోవాలి
- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదువుచున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం "స్వీకారం" పేరుతో ఒక బహత్తర కార్యక్రమాన్ని రూపొందించినట్లు కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం అమలులో భాగంగా సంబంధిత శాఖల అధికారులు, వివిధ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పేద వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. సామాజిక బాధ్యతతో కార్పొరేట్ సంస్థలు వారి వంతు సహకారం అందిస్తూ అభివద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా లోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం "స్వీకారం" పేరుతో ఒక బహత్తర కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. జిల్లాలోని 41 ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గహాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేశామని, సామాజిక బాధ్యతతో కార్పొరేట్ సంస్థలు ముందుకొచ్చి సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ళను దత్తత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎన్. లక్ష్మా నాయక్, మైన్స్ డిడి బి.జగన్నాథ రావు, జిల్లా బిసి సంక్షేమాధికారి అంజల, జిల్లాలోని వివిధ గ్రానైట్ పరిశ్రమల యజమానులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

విజన్ బాపట్లపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

సంయుక్త కలెక్టర్ సుబ్బారావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విజన్ బాపట్లపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు తెలిపారు. వికసిత్ ఆంధ్ర కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులకు ఒక రోజు వర్క్‌షాప్ శనివారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. ప్రజల తలసరి ఆదాయం పెరిగేలా సహజ వనరుల సద్వినియోగంపై అధికారులు దష్టి సారించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. అభివద్ధి పెరుగుదల ఉండాలని, లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పెరుగుతున్న జనాభాకు తగినట్టుగా భవిష్యత్తులో ఉత్పత్తి రంగాల ఉత్పాదకత ఉండేలా చూడాలన్నారు. ఇందుకోసం విజన్ బాపట్ల ఉండాలని వివరించారు. భావితరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని వారిలో ఆయన స్ఫూర్తి నింపారు. డెవలప్ ఇండియా మిషన్ లక్ష్యంతో కేంద్ర ముందుకు వెళ్తుందన్నారు. బాపట్ల జిల్లా జిడిపి పెరగాలంటే సాంఘిక సంస్థాగత అభివద్ధికి సదుపాయాలు సమకూర్చాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలంటే సమగ్ర ప్రణాళిక ఉండాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో అభివద్ధికి బాటలు వేసేలా ప్రణాళిక చర్యలు ఉండాలన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా ఆదాయ వద్ధి రూ.36,577 కోట్లు ఉందన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఒక వ్యక్తి కి ఏడాది తలసరి ఆదాయం రూ.1,96,853లు ఉందన్నారు. వస్తువుల ఉత్పత్తి, ఉత్పాదకత, వనరులు, అవకాశాలపై ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ సుబ్బారావు

మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాక్తి-పెద్దదోర్నాల

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివాం పెద్దదోర్నాలలోని పాస్టర్ల కమ్యూనిటి హాలు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. పాస్టర్లకు రోడ్లు, తాగునీరు, ఇంటి నిర్మాణాలకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు,చంటి, సుబ్బరత్నం, జనసేన మండల కన్వీనర్ మురళి, పాస్టర్లు జెయ్స్, ఏసేబు, యాకోబు, ఇజ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిటీ ఛైర్మన్ల ఎంపిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని జిపిఎస్ చెరువు గూడెం విద్యా కమిటి ఛైర్మన్‌గా దాసరి కాశమ్మ, వైస్ ఛైర్మన్‌గా కుడుముల నాగలక్ష్మి, కేజీబీవీ పాఠశాల ఛైర్మన్‌గా సింగా నాగభూషణం, వైస్ ఛైర్మన్‌గా చాట్ల కమలమ్మ, చిన్న దోర్నాల ఎంపిపి స్కూల్ ఛైర్మన్‌గా యలకపాటి చార్లెస్, వైస్ ఛైర్మన్‌గా యలకపాటి పావనిలు శనివారం ఎంపికైనట్లు ఎంఈవో బి మస్తాన్ నాయక్ తెలిపారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మాతాశిశు వైద్యశాల వైద్యులు

నిందితులను శిక్షించాలని నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కోల్‌కత్తాలోని ఆర్‌జి కార్ వైద్యశాలలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య నేపథ్యంలో నిందితులను కఠినంగా శిక్షించాలని శనివారం ఒంగోలులోని మాతాశిశువైద్యశాల డాక్టర్లు హాస్పిటల్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. చర్చిసెంటర్‌లో జూనియర్ డాక్టర్ ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ వైద్య వైద్యార్థిని హత్య కేసును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్‌గా తీసుకొని, నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కె.రవళి, డాక్టర్ ఎం.ఉషాబాల, డాక్టర్ దివ్య, డాక్టర్ లక్ష్మిభవాని పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్ద దోర్నాలలోని గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బంది శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ వైద్య సంజీవ్, డాక్టర్ లావణ్య, హెడ్ నర్స్ ఎలిజిబెత్, వైద్య సిబ్బంది పిచ్చిరెడ్డి, చంద్రశేఖర్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు తమ వైద్యసేవలను బంద్ చేశారు. యర్రగొండపాలెం పట్టణంలో నిరసన ర్యాలీ చేశారు. ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యాదిద్య మాట్లాడుతూ మహిళా డాక్టర్లపై అత్యాచార ఘటనలు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ సెంటర్‌లో మానవహారం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో నిరసన తెలుపుతున్న వైద్యులు

ఎస్ఐ వినోద్ బాబును సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఎస్ఐకి టిడిపి నేతల సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు

రేణింగవరం ఎస్ఐ బి వినోద్ బాబును తెలుగుదేశం నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఎస్ఐగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేయాలని కోరారు. పోలీసు సిబ్బందికి పార్టీ నాయకుల సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వినోద్ బాబు మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజల, నాయకుల సహకారంతో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూస్తానని చెప్పారు. ప్రజలు, నాయకులు తనకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, చింతల సహదేవుడు, కుక్కపల్లి ఏడుకొండలు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, ఎల్లాల నాగిరెడ్డి, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

మొబైల్ వాహనంలో రోగిని పరిశీలిస్తున్న వైద్యులు

కేన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

బసవతారకం ఇండో, అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవనంలోకాన్సర్ సంబంధిత అనుమాన లక్షణాలు ఉన్న 50మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు ప్రధానంగా గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన పరీక్షలు అత్యాధునిక వసతులు ఉన్న మొబైల్ వాహనంలో చేశారు. డాక్టర్ రవిశంకర్ ప్రసాద్, డాక్టర్ సులోచనరాణి, డాక్టర్ సుమన దాచినేని, డాక్టర్ శ్రవణ్ కుమార్ బృందం పరీక్షలు చేశారు. హైదరాబాదులో సిఎగా పనిచేస్తున్న ఇంకొల్లుకు చెందిన కరి రమేష్ బాబు కుటుంబం ఆధ్వర్యంలో వైద్య శిభిరం నిర్వహించారు. కార్యక్రమంలో కరి శ్రీను, మురళి, రాంబాబు ఏర్పాట్లను పరిశీలించారు.

సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణను సత్కరిస్తున్న పట్టబద్రులు

సిఐ నిమ్మగడ్డకు సత్కారం

ప్రజాశక్తి - వేటపాలెం

చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిమ్మగడ్డ సత్యనారాయణ ఉత్తమ అధికారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్, ఎస్పి చేతులు మీదగా అవార్డు అందుకున్న సందర్భంగా పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో సిఐని కలిసి శనివారం అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సిఐ సత్యనారాయణ ఎక్కడ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన నిబద్ధతతో, అంకిత భావంతో పనిచేయుటయే కాకుండా, అనేక అవార్డులు పొందివున్నారని తెలిపారు. ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, దోగుపర్తి గుణశేఖర్, వుటుకూరి శ్రీమన్నారాయణ, కృష్ణ మోహన్, వినీత్‌రెడ్డి పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం

సమావేశానికి సర్పంచులందరూ గైర్హాజరు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ డివి లలిత కుమారి అధ్యక్షతన శనివారం సాదాసీదాగా జరిగింది. ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు కొందరు మినహా ఎక్కువ మంది గైరూహాజరయ్యారు. మండలంలో 15 పంచాయతీలు ఉండగా ఒక్క సర్పంచి కూడా సమావేశానికి హాజరు కాకపోవటం విశేషం. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, పాలనాపరమైన అంశాలను అడిగి తెలుసుకుని గ్రామాలకు అవసరమైన పనులను సమావేశం ద్వారా పొందాల్సి ఉంది. గ్రామానికి అవసరమైన అంశాలను కార్యదర్శులు హాజరైనంతమాత్రాన సర్పంచి లేకుండా ప్రయోజనం ఏముంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంతేకాక వివిధ శాఖల అధికారులు సమావేశానికి గైరహాజరవ్వటం పలువురుని విస్మాయానికి గురిచేసింది. సమావేశానికి హాజరుకాని అధికారులకు ఎంపిడిఓ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, రానున్న సమావేశానికి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎంపీపీ ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం అక్కడక్కడ విషజ్వరాలు వస్తున్న దృష్ట్యా వైద్య సిబ్బంది అప్రమత్తమై ప్రజలకు తగిన సలహాలు సూచనలు, వైద్య సహాయం చేయాలని సూచించారు. పిహెచ్‌సి నుండి వైద్యులు, సిబ్బంది ఏ ఒక్కరూ హాజరు కాకపోవడంతో ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడి కేంద్రాలకు అందజేసే పౌష్టికాహారం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ డివి లలిత కుమారి

సక్రమంగా అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. కొన్ని కేంద్రాల్లో కనీసం సమయపాలన, విద్యార్థుల హాజరు నమోదు సక్రమంగా జరగటం లేదని అన్నారు. దీనిపై ఐసిడిఎస్ అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ కోరారు. ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం అమలు చేస్తున్న పనులు ప్రజాప్రతినిధులు ద్వారా ప్రజలకు అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎంపిడిఒ గుమ్మా చంద్రశేఖర్‌ను ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు దృశ్యాలవాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి తిరువీధుల ఉదయ్ భాస్కరి, మండల ఉపాధ్యక్షులు కౌతరపు పిచ్చయ్య శాస్త్రి, ఈఒపిఆర్డి ఊహారాణి, ఎఒ జలజ, అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎసిడిపిఒ విజయరాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఎంపీటీసీలు మురుగుడు శ్రీనివాసరావు, దున్న తిరుపతి బాబు, రావు రాజేశ్వరి, గ్రామ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

బీఈసీలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల్లో 11వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె గంగాధరరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ నైపుణ్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకు మించి నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుత అధునాతన ఇంజనీరింగ్ విభాగాలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డాటా సైన్స్‌లో ఉన్న పరిశోధన అవకాశాలను వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ భవిష్యత్తులో ఈ ప్రపంచం ముఖచిత్రాన్ని సమూలంగా మార్చబోతుందని అన్నారు. ఎఐ ప్రాముఖ్యత, అందులో రానున్న వేలాది ఉపాధి అవకాశాలను వివరించారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పుల నేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కళాశాల్లోని సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు ఇటీవల ఎన్‌బిఎ అత్యున్నత ప్రమాణాలు గల విభాగాలుగా గుర్తింపు పొందాయని తెలిపారు. భవిష్యత్తులో అన్ని విభాగాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను సాధించేందుకు కృషిచేస్తామని తెలిపారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీని దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థల సరసన నిలిపేందుకు శ్రమించాలని సూచించారు. కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కాలం విలువ తెలుసుకోవాలని, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని సలహా ఇచ్చారు. సమయపాలన ద్వారా అసాధ్యమైన

విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్న అతిథులు

లక్ష్యాలు సాధించగలమని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉపాధి అవకాశాలు పొందడం ద్వారా తల్లిదండ్రులు గర్వించే విధంగా నడుచుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ షేక్ నజీర్ మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల్లోని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ పరిశోధనలు, ఇతర అధునాతన సౌకర్యాలను వివరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్‌లో భాగంగా ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. వివిధ విభాగాల్లో విద్య నభ్యసించి చివరి సంవత్సరం ముగించుకొని వెళ్తున్న విద్యార్థినీ, విద్యార్థులు కళాశాల్లో తాము ఉన్నత ప్రమాణాల విద్య అనభ్యసించినందుకు ఎంతో సంతోషంగా ఉన్నదని పేర్కొన్నారు. వేడుకలలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యవర్గ సభ్యులు, వివిధ విభాగాల డీన్స్, అసోసియేట్ డీన్స్, హెచ్ఒడిలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సర్వేలపై ఎంపిడిఒ రామాంజనేయులు ఉద్యోగులతో శనివారం సమీక్ష చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల పరిధిలో ప్రజా సమస్యలు గుర్తించి అందుకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఎక్కడ ఎలాంటి అవినీతికి తావు లేకుండా పనులు చేయాలని అన్నారు. ఉపాధి కూలీలు ఎవరు పనులు లేకుండా ఇబ్బంది పడకూడదని అన్నారు. సచివాలయాల్లో ప్రజలు పనులు సకాలంలో చేయాలని అన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించకూడదని కోరారు. ప్రభుత్వ పథకాలన్నీ అర్హులైన ప్రజలకు అందే విధంగా

ఉద్యోగులతో సమీక్షిస్తున్న ఎంపిడిఒ రామాంజనేయులు

చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడ విమర్శలు రాకుండా చూసుకోవాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ డిజిటల్, ఇంజనీరింగ్, ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎపిఓలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసరావు

20 నుంచి ఓటర్ల సర్వే

ప్రజాశక్తి - రేపల్లె

ఓటర్ల సంక్షిప్త సవరణ జాబితా తయారీలో భాగంగా ఇంటింటి ఓటర్ల సర్వే నిర్వహించాలని తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు సిబ్బందిని ఆదేశించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల సంక్షిప్త సవరణ జాబితా రూపొందించేందుకు ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వరకు ఓటర్ల సర్వే సజావుగా చేపట్టాలని అన్నారు. అక్టోబరు 19 నుంచి 28వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని అన్నారు. అక్టోబరు 29న సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించనున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 29 నుంచి నవంబరు 28వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని అన్నారు. ఈనెల 20 నుండి ఇంటి ఇంటి సర్వే ప్రారంభం అవుతుందని తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్ఐ పెదలంక రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

విలేఖరుల యూనియన్ 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక జర్నలిస్టులు వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక నేతాజీ వృద్ధాశ్రమంలోని 30 మంది వృద్ధులు, ఆశ్రమ నిర్వాహకులకు వీటిని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విలేఖరులు కల్లేపల్లి రామకృష్ణం రాజు, కొండపాటూరి సుబ్బారావు, కొమ్మాలపాటి రవి, షేక్ అయూబ్, బిరుదు నాగేశ్వరరావు, ఎడ్లపల్లి శామ్యూల్ పాల్గొన్నారు.

లైసెన్సు లేకుండా విక్రయిస్తున్న షాపు సీజ్

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని పెరవలిపాలెంలో లక్ష్మి శ్రీనివాస సీడ్స్ దుకాణాన్ని ఎఒ సిహెచ్ సునీత శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణానికి లైసెన్స్ లేకుండా ఎరువులు విక్రయిస్తుండటాన్ని గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన, అనుమతులు ఉన్న వాటిని మాత్రమే విక్రయించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండాలని చెప్పారు. లైసెన్సు గడువు పూర్తయితే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. తనిఖీలో విఎఒ నాగూర్‌వలి, విఎఎ రత్నప్రసాద్, విఆర్ఎలు వీర శేఖరరావు, కె బసవయ్య పాల్గొన్నారు.

చర్చిలో చోరీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలోని అపోస్తలిక ప్రార్ధన మందిరంలో చోరీ ఘటన శనివారం జరిగింది. పాస్టర్ చెరుకూరి సైమన్ పీటర్ కథనం ప్రకారం ఈ నెల 14న తెల్లవారు జామున చర్చికి దక్షిణ వైపున తలుపులు గుర్తు తెలియని దుండగులు పగలగొట్టి విలువైన వస్తువులు దొంగిలించడమే కాక మైకు, యాంప్లిఫైర్ ధ్వంసం చేశారని తెలిపారు. యధావిధిగా తెల్లవారు జామున చర్చి ప్రక్కనే ఉన్న నివాసంలో నుండి నిద్రలేచి ప్రార్ధన చేసేందుకు పడమర వైపు తలుపులు తీసుకుని వెళ్లగా అప్పటికే దక్షిణం వైపు తలుపులు పగలగొట్టి ఉండటాన్ని గమనించినట్లు తెలిపారు. దీంతో పరిశీలించగా కొన్ని వస్తువులు మాయమైనట్లు తెలిపారు. మరికొన్ని వస్తువులు ధ్వంశమైనట్లు గుర్తించి పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. చోరీలో రూ.లక్షకు పైగా అపహరించినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు రైటర్ సైకం నాగరాజు తెలిపారు. సిసి కెమేరాలు పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీచైతన్యలో రాఖీ పండుగ వేడుకలు

ముందస్తు రాఖీ వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల్లో రాఖీ పౌర్ణమి సంబరాలు శనివారం నిర్వహించారు. పాఠశాల్లోని పిల్లలందరూ ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామాంజ నేయులు మాట్లాడుతూ రాఖీ అంటే రక్షణ అని అర్థం రక్షా బంధన్‌లో రక్ష అంటే రక్షించడం, బంధన్ అంటే సూత్రమని అర్థం చెప్పారు. అందుకే ప్రతి ఒక్క సోదరీమణి తమ సోదరులకు రక్ష సూత్రం కడతారని తెలిపారు. రాఖీ పండుగ అనేది సోదర ప్రేమను తెలిపే చిహ్నంగా చెప్పవచ్చని అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని తెలిపారు. రక్షాబంధన్ రోజు ప్రతి ఆడపిల్ల తన సోదరుడి క్షేమాన్ని కోరుకుంటూ, వారిద్దరి మధ్య వున్న ప్రేమాభిమానాలకు గుర్తుగా రాఖికడతారని తెలిపారు. ప్రతి ఒక్కరు సహోదర ప్రేమను కలిగి వుండాలని సూచించారు. ప్రైమరీ విద్యార్థి నులందరూ తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో కెవి శ్రీనివాసరావు, ప్రైమరీ విభాగాధిపతి కె నాగపద్మ, ఎడి రవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

ప్రిన్సిపల్‌కు అభినందన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావును కళాశాల అధ్యాపకులు శనివారం ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే వారికి ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు సిహెచ్ పవన్ చౌదరి, ఎ సువర్ణరాజు, సిహెచ్ దేవదాసు, వెంకటేశ్వర్లు, సుధీర్, రాజేంద్ర ప్రసాద్, పి సంగీతరావు, అబ్దుల్ సైదులు, సిహెచ్ లక్ష్మి, బి సునీత, అధ్యాపకేతర సిబ్బంది ఎం రవీంద్రబాబు, బి ఉమామహేశ్వరరావు, డి అరుణకుమారి, కె కరుణామయి, ఎం సరోజినీదేవి, ఎం నాగరాజు పాల్గొన్నారు.

ఎస్ఎంసి ఛైర్మన్‌గా ధృవీకరణ అందుకున్న డి రాంబాబు

ఎస్ఎంసి ఛైర్మన్‌గా రాంబాబు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎపి మోడల్ స్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్‌గా దగ్గుబాటి రాంబాబును కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈపురిపాలెం స్ట్రైట్ కట్ కాలువ వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్లో శనివారం ఈ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో 15మంది సభ్యులు పాల్గొనగా 8మంది సభ్యులు ఆమోదించారు. ఎంఎల్ఏ కొండయ్య, గుమ్మడి ఏసురత్నం ఆధ్వర్యంలో తనను ఛైర్మన్‌గా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాల్లో సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదాలు జరగకుండా చూడటమే లక్ష్యం

ప్రజాశక్తి - అద్దంకి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వర్చువల్ సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. విద్యుత్ షాక్‌తో చనిపోయిన వారి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకుండా ప్రాణ నష్టాన్ని తగ్గించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు విద్యుత్ షాకుతో చనిపోయిన వారెలా మరణించారో రిపోర్టు తయారు చేయాలని పేర్కొన్నారు. అధిక ప్రాణ నష్టం ఏ విధంగా జరుగుతుందో అంచనా వేయాలని ఆదేశాలు జారీ చేశారు. భూమికి దగ్గర వేలాడుతున్న వైర్ల కారణంగా విద్యుత్ షాక్‌తో ప్రజలు, సిబ్బంది చనిపోతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వివరించారు. వేలాడుతున్న విద్యుత్ వైర్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యుత్ లైన్ల మరమత్తులపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. తదుపరి సమీక్షకు అధికారులందరు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సమస్య తక్షణమే పరిష్కారానికి చొరవ చూపాలని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ షాకుతో చనిపోయిన వారికి నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం తమ విధానం కాదని, అసలు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునే ప్రభుత్వమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం నష్టపోయిన ప్రతీ కుటుంబానికి న్యాయం చేస్తుందని పేర్కొన్నారు.

గిరిజనులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గిరిజనులకు దుస్తులు పంపిణీ

పేదలకు సహాయం చేయడంలో వచ్చే సంతోషం ఎంతో సంతృప్తిని ఇస్తోందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని పడమర పిన్నిబోయినవారిపాలెం కాలువ కట్టపై నివసించే గిరిజన కుటుంబాలకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్గనైజేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా 80మంది గిరిజనులకు దుస్తులు పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికి వరుకు ఆపదల్లో ఉన్న బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తూ వచ్చామని తెలిపారు. ప్రస్తుతం అధిక సంఖ్యలో గిరిజనుల కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేపట్టామన్నారు. ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ కాలువకట్టాల వెంబడి ఉండే గిరిజన కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తామని చెప్పారు. తాము నిర్వహించే సేవలకు సహాయ సహకారాలు చేసే సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, తన్నీరు గోపి, బండి శ్రీనివాసరావు, కందుల శ్రీకాంత్, యలవల శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, విన్నకోట శ్రీనివాసరావు, నరాలశెట్టి నాగరాజు, కొక్కిరాల సతీష్, నూతి శ్రీను, సుబ్బారావు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

త్రిబుల్ ఐటీ సీట్లు పొందిన విద్యార్థులకు సన్మానం

మండలంలోని పెసర్లంక డికె జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో పదోతరగతి చదివి ఉత్తమ మార్కులతో ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన నలుగురు విద్యార్థులకు హెచ్‌ఎం మహబూబ్ భాషా ఆధ్వర్యంలో సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సభలో ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రవికిరణ్ ట్రిపుల్ ఐటి సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను దుశ్శలువతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. చదువు ద్వారానే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి ఉత్తమ విద్య పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు త్రిబుల్ ఐటీ సీట్లు సాధించడం అభినందనీయమని అన్నారు. సీట్లు సాధించిన విద్యార్థులు, వారికి సహకరించిన తల్లి, దండ్రులు, ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఉదయభాస్కరి, ఎంపీపీ డివి లలిత కుమారి, ఎంఈఓ నీలం దేవరాజ్, పెసర్లంక, పెదలంక సర్పంచులు వేములపల్లి శ్రీరంజని, వేములపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి - రేపల్లె

లోక్ అదాలత్‌పై సమీక్షిస్తున్న జడ్జి వెంకటేశ్వర్లు

రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథార్టీ ఆదేశాల ప్రకారం రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ నందు సత్వర కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు, సిబ్బంది సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక న్యాయస్థానంలో ఎస్ఐలు, ఎఎస్ఐలు, సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్, క్రిమినల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకు వివాదాలు, లావాదేవీలు, రవాణా, పెట్టీ కేసుల వంటి రాజీ పడదగిన కేసులను అదాలత్‌లో పరిష్కారం అయ్యే విధంగా కోర్టు కానిస్టేబుళ్ల పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది సహకరించాలని కోరారు. గతంలో కన్నా మిన్నగా కేసులు పరిష్కార అయ్యేవిధంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ హరిబాబు, నిజాంపట్నం ఎస్ఐ తిరుపతిరావు, బట్టిపోలు, నగరం, చెరుకుపల్లి, అడవులదీవి, చోడాయిపాలెం ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎస్ఎ అధికారి మోజేష్

పాఠశాల అవసరాలు నమోదు చేయాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

విద్యాంజలి పోర్టల్‌లో ప్రతి పాఠశాల అవసరాలు నమోదు చేయాలని సమగ్ర శిక్ష సహాయ పర్యవేక్షణ అధికారి బి మోజేష్ అన్నారు. మండలంలో జరుగుతున్న పాఠశాల సముదాయాల శిక్షణా తరగతులను ఆయన శనివారం సందర్శించారు. స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టి వెంకట్రాజు అధ్యక్షత వహించిన సమావేశంలో ఎంఇఒ ఎన్ విజయశ్రీ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ పోలీసురావు, పరిశుద్ధరావు, పి ఉషా కిరణ్, గుడా రంగయ్య, పి వెంకట్రావు పాల్గొన్నారు.

ఎంపిడిఒ చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న సర్వేయర్లు

ఎంపిడిఒకు సర్వేయర్ల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎంపిడిఒగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గుమ్మా చంద్రశేఖర్‌ను మండల సర్వేయర్ బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సచివాలయ సర్వేయర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు భట్టిప్రోలులో విధులు నిర్వహించిన గుమ్మ చంద్రశేఖర్ ఎన్నికల బదలిలో భాగంగా కృష్ణా జిల్లా మొవ్వ మండలానికి బదిలీ అయిన అనంతరం గత రెండు రోజుల క్రితం భట్టిప్రోలు ఎంపిడిఒగా తిరిగి బాధ్యతలు చేపట్టారు.

పోలీసుల అదుపులో ఉన్న పేకాట రాయిళ్లు

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సర్వోదయ కాలనీ జీడి బట్టీల వద్ద పేకాట శిభిరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. పేకాడుతున్న ఏడుగుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.2300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ముగ్గురు సింగిల్ నెంబర్ ఆటగాళ్లను శనివారం అరెస్టు చేసినట్లు తెలిపారు. రామానగర్ నందు అందిన సమాచారం మేరకు దాడి చేసే పట్టుకున్నట్లు తెలిపారు. ఆటగాళ్ల వద్ద నుండి రూ.1970 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - చీరాల

ఆంధ్ర కేసరి ప్రకాశం అండ్ ప్రగడ కోటయ్య జూనియర్ కళాశాల్లో అధ్యాపక పోస్టులకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రగడ వెంకట శేషయ్య కోరారు. ఎన్ఈఈటి, జెఈఈ, ఈఎపి సెట్ శిక్షణ కొరకు వృక్ష, జంతు, గణిత శాస్త్రంలో పీజీ చేసిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు 31లోపు అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 98107 06503 నంబర్లోగాని, akpeducational society@gmail.com మెయిల్ చేయాలని కోరారు.

వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడిన

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కలకత్తాలోని ఆర్‌జి కార్ హాస్పిటల్‌లో డ్యూటీలో ఉన్న వైద్యవిద్యార్థినిపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. ఆ ఘటనను నిరసిస్తూ శనివారం నగరంలోని లాయర్‌పేట సాయిబాబా గుడి సెంటర్‌లో మహిళా, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కలకత్తాలో అఘాయిత్యానికి గురైన ట్రైనీ డాక్టర్‌కు న్యాయం చేయాలని, హంతకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఆత్మహత్య అంటూ కేసును పక్కన దోవ పట్టించి నేరస్తులను తప్పించేందుకు ప్రయత్నించిన ప్రిన్సిపల్‌కు రెండు రోజుల్లో పోస్టింగ్ ఇవ్వడం దుర్మార్గమన్నారు. బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం కూడా దోషులను రక్షిస్తుందా.! అని ప్రశ్నించారు.

ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు, విద్యార్థులు

తక్షణమే ఆప్రిన్సిపల్‌ను అరెస్టు చేయాలని కోరారు. ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినచట్టాలు తీసుకురావాలని కోరారు. ఐఎంఏ చేస్తున్న ఉద్యమానికి, ఏపీలోని జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఉద్యమానికి ఐద్వా మద్దతు ప్రకటిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి బి వెంకటస్వామి, డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు పి.కిరణ్, ఐద్వా నగర నాయకులు కె రాజేశ్వరి, బి పెద్ద గోవిందమ్మ పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం దుర్మార్గం

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్ కతాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి, దారుణంగా హత్య చేయటం దుర్మార్గమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని జిజి హెచ్‌లో ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలకు ఎమ్మెల్యే దామచర్ల మద్దతు తెలియజేశారు. దీక్షలను ఉద్దేశించి ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన జరగటం చాలా బాధాకరమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఇది మానవాళిపై ఒక తీవ్రమైన దాడి అని, ఇలాంటి ఘటన మాయని మచ్చలా నిలిచిపోతుందన్నారు.

జూడాల దీక్షకు ఎమ్మెల్యే దామచర్ల మద్దతు

జూనియర్ డాక్టర్ల దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

రోజులు గడిచిపోతున్నా కేసులో పురోగతి కనిపించడం లేదని, ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో విచారణ జరిపి నిందితులకు కఠినశిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. హత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలి కోరారు. కార్యక్రమంలో డాక్టర్ నామినేని కిరణ్ కుమార్, డాక్టర్ చెంచయ్య, ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ బి.శృతి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఓ చైతన్య సాయి, డాక్టర్ విష్ణుప్రియ, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ వి.అవినాష్ కుమార్, డాక్టర్ ఎం.సాయి పవిత్ర, కోశాధికారులు డాక్టర్ రాము బి, డాక్టర్ హర్షిత, కార్యవర్గ సభ్యులు డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ సత్యసాయి, డాక్టర్ చరణ్, డాక్టర్ మాధవీ, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయండి

- ఏడాదికి 15 శాతం సాధించేలా చర్యలు - కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

2047 నాటికి అభివద్ధి చెందిన భారత్ గా ఉండాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో భాగంగా రానున్న 5 సంవత్సరాల కాలంలో ఏడాదికి 15 శాతం వద్ధి సాధించే దిశగా జిల్లా ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో వికసిత్ ఆంధ్ర-2047, జిల్లా యాక్షన్ ప్లాన్ 2024-29 పై జిల్లా అధికారులతో వర్క్ షాప్ నిర్వహించారు. తొలుత జిల్లా యాక్షన్ ప్లాన్ 2024-29 సంబంధించి తీసుకోవల్సిన అంశాలపై జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి డి. వెంకటేశ్వర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నీతిఆయోగ్ సహాయ సహకారంతో నిర్ధేశిత లక్ష్యాలను నిర్ణయించుకొని అన్ని ప్రాథమిక రంగాల్లో అభివద్ధికి 100 రోజులు, సంవత్సర ప్రణాళికలను తయారు చేయాలన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రానున్న 5 సంవత్సరాల కాలంలో ఏడాదికి 15 శాతం వద్ధి సాధించే దిశగా లక్ష్యాలను ఏర్పరచుకొని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జిడిపిని వద్ధి చేసుకునేందుకు వ్యవసాయ, ఉద్యాన అనుబంధ, పారిశ్రామిక, ఆక్వా, తదితర రంగాల ద్వారా మెండైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఉద్యాన పంటల విస్తరణ దిశగా రైతులను ప్రోత్సహిస్తే మరింత జిడిపి వద్ధి చెందుతుందని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో పెద్ద పరిశ్రమల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు ఉన్న దష్ట్యా అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని చిన్నతరహా పరిశ్రమలను పెద్ద క్లస్టర్ గా అనుసంధానం చేసి వారికి అవసరమైన రుణ సౌకర్యాలు కల్పించే దిశగా అలోచనలు చేయాలన్నారు. పర్యాటక రంగ అభివద్ధి పై దష్టి సారించి అందుకనుగుణంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా ప్రత్యేక రూట్ మ్యాప్ ను రూపొందించాలన్నారు ప్రాథమిక అవసరాలైన తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, విద్య నిర్వహణలో వద్ధి సాధించేలా లక్ష్యంగా పనిచేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ, గిడ్డంగుల నిర్వహణ, పునరుత్పాదక ఇందన వనరులు, వాణిజ్య పరంగా పర్యాటకాభివద్ధి, వంటి నేపధ్య రంగాల్లో మండలాల భౌగోళిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా లక్ష్యాలను మండలాల వారీగా అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యం, ఐసిడిఎస్ శాఖలు కలిసి పనిచేస్తే ఆయా రంగాల్లో మరిన్ని మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. ఈ వర్క్ షాప్‌లో జడ్పి సిఇఒ కె.మాధురి, డిఆర్‌డిఎ పీడీ టి.వసుంధర, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.బేబి రాణి, జిల్లా ఉపాధికల్పన అధికారి టి.బరద్వాజ్, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్ ఆలి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎన్.లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.

ఎస్‌పికి మొక్క అందజేస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

ఎస్‌పిని కలిసిన ఒంగోలు డిఎస్‌పి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్‌ను ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీలో భాగంగా ప్రకాశం జిల్లాకు బదిలీపై వచ్చిన ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిని మర్యాద పూర్వకంగా కలిశారు. 1991 సంవత్సరం సబ్ ఇన్స్పెక్టర్‌గా పోలీస్ శాఖ లోకి ప్రవేశించిన ఆర్.శ్రీనివాసరావు ఉద్యోగోన్నతులు పొంది వివిధ విభాగాల్లో పనిచేశారు. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ నుండి బదిలీల్లో భాగంగా ఒంగోలు డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు ఒంగోలు డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.శ్రీనివాసరావుకు జిల్లా ఎస్‌పి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆటోడ్రైవర్లతో మాట్లాడుతున్న సిఐ పాండురంగారావు

ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

సిఐ పాండురంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు సూచించారు. శనివారం స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఆటోడ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పాండురంగారావు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించని ఆటోడ్రైవర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ అస్లాం, రైటర్ శ్రీను పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న నూకసాని బాలాజీ

అన్నదానం అభినందనీయం

టిడిపి జిల్లా అధ్యక్షులు బాలాజీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

డొక్కా సీతమ్మ పేరు మీద గడిచిన నెలరోజులుగా ఉచితంగా నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, బిజెపి ముస్లిం, మైనార్టీ జెఏసి ఛైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా బాషా అన్నారు. స్థానిక లాయర్‌పేటలోని డొక్కా సీతమ్మ సర్కిల్‌లో జనసేన పార్టీ ప్రచార కమిటీ జిల్లా కో-ఆర్డినేటర్ జడా బాలనాగేంద్ర యాదవ్ నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ ఉచిత నిత్య అన్నదాన కార్యక్రమం శనివారానికి నెల రోజులు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని బాలాజీ, ఖలిఫతుల్లాబాషా ప్రారంభించారు.

బదిలీలకు శ్రీకారం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎట్టకేలకు ఉద్యోగుల బదిలీలకు శ్రీకారం చుడుతూ ఉత్తర్వులిచ్చింది. ఇప్పటికే జిల్లాల్లో తహశీల్దార్ల బదిలీలు, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐల బదిలీలు జరిగాయి. మండల అభివృద్ధి అధికారుల బదిలీలు జరగాల్సి ఉంది. ఎన్నికల సమయంలో బదిలీలపై ఇతర జిల్లాలకు వచ్చిన వారు తమ ప్రాంతాలకు బదిలీపై వెళ్ళాలని గత నెలన్నర రోజులుగా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 31 లోపు బదిలీల ప్రక్రియ పూర్తి కానుంది.

కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానిక అధికార పార్టీ నేతలు చిరుద్యోగులపై వేధింపులకు దిగారు. జిల్లాల్లో పలు ప్రాంతాల్లో సుధీర్ఘకాలంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, వంట కార్మికులు, ఇతర స్కీం వర్కర్ల తొలగింపులు ప్రారంభమయ్యాయి. ప్రకాశం, బాపట్ల జిల్లాలో ఇప్పటికే వందల మందిని తొలగించడం లేదా వారే రాజీనామా చేసి వెళ్ళేలా చేయడం చేస్తున్నారు. నూతన ప్రభుత్వ హయాంలో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న గ్రామస్థాయిలో పనిచేస్తున్న చిరుద్యోగులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.

టిడిపి నేతలు ఎన్నికల్లో చేసిన హామీల అమలు కోసం దశల వారీగా కసరత్తు జరుగుతోంది. ఇందులో భాగంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అన్నా క్యాంటీన్లను ప్రారంభించారు. బాపట్ల జిల్లాలో బాపట్ల, చీరాల, రేపల్లే, అద్దంకిల్లో నాలుగు, ఒంగోలు నగరంలో నాలుగు, చీమకుర్తిలో ఒక అన్న క్యాంటీన్ ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికులకు, రోజువారి కూలీలకు, వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే వారికి ఈ అన్నా క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

వికసిత్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాల అభివృద్ధిపై సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు అన్ని శాఖల అధికారులతో వర్క్ షాప్‌లు నిర్వహిస్తున్నారు. సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజల తలసరి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోనున్నారు. పెరుగుతున్న జనాభాకు తగినట్టుగా భవిష్యత్తులో ఉత్పత్తి రంగాల ఉత్పాదకత ఉండేలా, భావితరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో విజినరీ కార్యమాలకు శ్రీకారం చుట్టనున్నారు. 2030 నాటికి జిల్లాల సుస్థిరాభివద్ధి, 2047వ సంవత్సరానికి జిడిపి పెరుగుదల లక్ష్యంతో పనిచేసేలా వర్క్ షాప్‌ల్లో మార్గ నిర్దేశం చేస్తున్నారు. జిల్లాల జిడిపి పెరగాలంటే సాంఘిక సంస్థాగత అభివద్ధికి సదుపాయాలు సమకూర్చాలని, ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలంటే సమగ్ర ప్రణాళిక ఉండాలని, ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో అభివద్ధికి బాటలు వేసేలా జిల్లాల ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విద్యా, వైద్యం, తాగునీరు, వసతుల కల్పనతోనే ఆదాయ వనరులు వేగంగా పెరుగుతాయని పేర్కొంటూ, ప్రతి ఏటా జిల్లాల ఆదాయం వద్ధి 15 శాతానికి చేరుకునేలా చూడనున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు వాయిదా పడ్డాయి. ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన సదస్సులు తాత్కాలికంగా వాయిదా వేవారు. ఈ నెలలో భారీ ఎత్తున ఉద్యోగుల బదిలీలు జరగనున్న నేపధ్యంలో కొత్తగా వచ్చేవారు ఉద్యోగ బాధ్యతలు చేపట్టాక గ్రామాలలో సదస్సులు జరపాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే నెలలో జరిగే సదస్సుల్లో నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరగనుంది.

సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించనున్నారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జరుగనుంది. అక్టోబర్ 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన, అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా, సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ జరుగనుంది. ఇందుకోసం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార కార్యక్రమం చేపట్టి, 2025 జనవరి ఒకటో తేదీలోగా నిబంధనల మేరకు జాబితా సిద్ధమయ్యిందో లేదో పరిశీలించి, 2025 జనవరి ఆరో తేదీన సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా